VISALAANDHRA VIJAYAWADA PHONE No. 476

4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. 203A

విశాలాంధ్ర

సంపుటి 12 | విజయవాడ • 16 జనవరి 1963 • బుధవారం | సంచిక 279

విశాలాంధ్ర పత్రిక
చందా వివరాలు

	విజయవాడద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

మీకిష్టమైన నూనెలోనూ నానబెట్టుడు
కాష్మీర్-కుసుం
కేశములను పెంగించును అకాలనెరసనుమాయును
చర్మపు ఉపద్రవములకు సాంటులక్స్ ముళాయం చర్మపు అపాయములకు
క్రొత్త శ్రేష్ఠమైన ఉదువత్తులు ఒబినాసనలు అపరాజితలు కీటకాలు
సంజాగూడు వంధ్యశీడి & అపూర్వ టెపధములు
మా స్టాకిస్టులుగా పుండుట మీకిష్టమేనా?

కొలంబో ప్రతిపాదనల ప్రాతిపదికపై భారత - చైనాల చర్చలు

ఇందుకు భారతదేశం అంగీకరించినట్లేనని కైరోలో అరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీసాబ్రీ ప్రకటన

సింహళ ప్రధాని సిరిమావో ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీసాబ్రీ, ఘనా న్యాయశాఖామంత్రి ఒఫోరి అట్టా
భారత ప్రధాని నెహ్రూతోనూ, ఇతర మంత్రులు లాల్‌బహదూర్‌శాస్త్రి, అశోక్‌సేన్‌లతోనూ భారత చైనా వివాదంపై జరుపుతున్న చర్చలు.

పార్లమెంటుకు నివేదించడమంటే ఇదే అర్థమని వివరణ

కైరో, జనవరి 15

భారత - చైనా తగాదా పరిష్కారానికి కొలంబో సమావేశం చేసిన ప్రతిపాదనలను భారత పార్లమెంటుకు సమర్పించడానికి అంగీకరించడమంటే వాటిని కనీసం సూత్రప్రాయంగా నైనా భారత ప్రభుత్వం అంగీకరించినట్లు అర్థమవుతున్నదని ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ అలీసాబ్రీ నేడిక్కడ అన్నారు

అలీసాబ్రీ, ఢిల్లీలో ప్రధాని నెహ్రూతో జరిగిన సంభాషణల్లో పాల్గొని యిక్కడికి తిరిగి వచ్చారు. ఐక్యఅరబ్బు రిపబ్లిక్ ప్రధాని అలీసాబ్రీ గత రాత్రి ఇక్కడ మూడు గంటలపాటు జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ యిలా అన్నారు

భారత - చైనా సరిహద్దు తగాదాను శాంతియుతంగా పరిష్కరించేందుకు కొలంబో సమావేశం చేసిన ప్రతిపాదనలను భారత ప్రభుత్వానికి సమర్పించడానికి భారత ప్రభుత్వం నిశ్చయించడం అంటే, ప్రతిపాదనలకు కనీసం సూత్రప్రాయంగానైనా భారత ప్రభుత్వం అంగీకరించినదని అర్థం. దేశంలో పత్రికలు దీనినిబట్టి చైనాతో సంప్రదింపులు ప్రతిపాదనలప్రాతిపదికగా వుండగలవని అది ఆమోదించినట్లే"

అలీసాబ్రీ అన్న ఈ మాటను కైరో రేడియో ప్రసారం చేసింది.

ఢిల్లీకి వెళ్ళిన ఐక్య అరబ్బు రిపబ్లిక్ ప్రధాని అలీ సాబ్రీ నేడు ఇక్కడికి తిరిగి వచ్చారు.

విమానాశ్రయంలో ఆయన మాట్లాడుతూ, తాను వెళ్ళినపని "జయప్రదమైనదని" తెలియజేశారు.

భారత - చైనా తగాదాను శాంతియుతంగా పరిష్కారం చేయడానికి కొలంబో రాజ్యాల చేసిన ప్రతిపాదనలపై భారత పార్లమెంటు జరిపే చర్చల వివరాలను భారతప్రభుత్వం కొలంబో రాజ్యాలకు తెలియజేయగలదని కూడా ఆయన అన్నారు

"నేను వెళ్ళినపని జయప్రదమైంది"
—కైరోలో అలీ సాబ్రీ

కైరో, జనవరి 14

భారత-చైనా సరిహద్దు తగాదాను శాంతియుతంగా పరిష్కరించడానికి కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను ప్రధాని నెహ్రూ వివరించడంలో శ్రీమతి సిరిమావోకు సహాయపడేందుకు ఢిల్లీ వెళ్ళినపని జయప్రదమైనదని అలీసాబ్రీ తెలియజేశారు.

అలీసాబ్రీ, ఢిల్లీలో ప్రధాని నెహ్రూతో జరిగిన సంభాషణల్లో పాల్గొని యిక్కడికి తిరిగి వచ్చారు.

ఐక్యఅరబ్బు రిపబ్లిక్ ప్రధాని అలీసాబ్రీ గత రాత్రి ఇక్కడ మూడు గంటలపాటు జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ యిలా అన్నారు

భారత - చైనా సరిహద్దు తగాదాను శాంతియుతంగా పరిష్కరించేందుకు కొలంబో రాజ్యాల చేసిన ప్రతిపాదనలపై భారత పార్లమెంటు జరిపే చర్చల వివరాలను భారతప్రభుత్వం కొలంబో రాజ్యాలకు తెలియజేయగలదని కూడా ఆయన అన్నారు

రష్యా-అమెరికా శాస్త్రజ్ఞుల మధ్య సత్సంబంధాలు వృద్ధి అవుతున్నవని అమెరికా శాస్త్రజ్ఞుని ప్రకటన

మద్రాసు, జనవరి 14

గత కొద్ది సంవత్సరాలనుంచి సోవియట్ శాస్త్రజ్ఞులకు, అమెరికా శాస్త్రజ్ఞులకుమధ్య సంబంధాలు మరింత ఎక్కువగా వృద్ధి అవుతున్నాయని అమెరికా జాతీయ సైన్సు ఎకాడమి ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఆర్. ఇ. మర్‌మన్ అన్నారు.

అధునాతనమైన విమానాలు మరి చిన్న విమానాలవరకు రష్యా, అమెరికా శాస్త్రజ్ఞులమధ్య ఒకరికొకరు తెలియజేసుకోవటం జరుగుతున్నదని, క్షిపణుల తూటా, పక్షిమూలమధ్య అఖాతం పూడిపోతున్నదని ఆయన పేర్కొన్నారు.

తూర్పు - పశ్చిమాల మధ్య సుహృద్భావం పెరిగినట్లయితే అభివృద్ధి చాలా హేతు స్థాయిలో జరగగలదన్నారు.

మన స్వాతంత్ర్య పరిరక్షణకై విలాసాలను విడనాడండి

టోగో తిరుగుబాటుకు కారణాలు

నిరుద్యోగమూ, నిరంకుశత్వమని సైనిక ప్రతినిధి వివరణ

లోమ్, జనవరి 15

"దినదినమూ పెరుగుతూన్న నిరుద్యోగమూ, నిరంకుశత్వమూ, వ్యక్తిగత పెత్తందారీతనమూ, నిరంకుశ అర్రెస్టులూ" అధ్యక్షుడు సిల్వానస్ ఒలింపియా ప్రభుత్వంపై తిరుగుబాటుకు ప్రధాన కారణాలని, ఒలింపియా ప్రభుత్వంపై తిరుగుబాటు గావించిన సైనిక ప్రతినిధి చెప్పారు

అంతేగాక "టోగో విదేశాంగ విధానంలో కిరణగట్టిన వేర్పాటు విధానమూ సైన్యాను పట్ల ద్వేషము" కూడ కారణాలన్నారాయన

తిరుగుబాటు కమిటీ చైర్మన్ ఎమాన్యుయల్ ఓడ్జోర్, ఆ కమిటీ సభ్యులు ఆదుగు సమక్షంలో రాండమ్ లెఫ్టినెంట్ లోఫ్రీ కాంగో అసోసియేటెడ్ ప్రెస్ ఫ్రెంచి ప్రెస్ ఏజెన్సీతో ప్రసంగిస్తూ, ఒలింపియో ప్రభుత్వం అధ్యక్షుడు మొదటినుండి అన్యాయంగానూ, నిరంకుశంగానూ, ద్వేషంతోనూ ప్రవర్తించాడన్నారు

లెఫ్టినెంట్ కాంగో యింకా యీ విధంగా చెప్పాడు తిరుగుబాటు ఉద్యమం కేవలం టోగో దేశానిది"

"ఫ్రెంచి సైన్యంలో గల మాజీ టోగో సైనికులు ఇంకా జాతీయ జీవనంలోకి తిరిగి తీసుకోబడలేదు వారి తిరుగుబాటును సమర్థించారు. తిరుగుబాటుకు మూడురోజులు ముందు జాతీయ జీవనంలోకి తీసుకోబడని 7 వందలమంది మాజీ టోగో సైనికులు తమ దుస్థితిని నివారించమని అధ్యక్షుడు ఒలింపియోను కోరారు. దానికి లభించిన సమాధానం "అగ్నమైన తిరస్కారం"

గ్రునిట్స్కీ కొత్తప్రధానాధికారి

అధ్యక్షుడు సిల్వానస్ బాటు మరణీ, మాజీ రక్షణ మంత్రి నికోలస్

(మిగతా 8 వ పేజీలో)

అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒడంబడిక దగ్గరపడినట్లున్నదని అమెరికా అధికారి

వాషింగ్టన్, జనవరి 15

అణ్వస్త్ర నిషేధపు ఒడంబడిక "దగ్గరపడినట్లున్నద"ని అమెరికా ఆయుధ అజమాయిషీ, నిరాయుధీకరణ వ్యవహారాలశాఖ అధిపతి విలియమ్ ఫాస్టర్ గతరాత్రి అన్నారు

అయితే, అది జరగాలంటే సోవియట్ ప్రభుత్వం ఎక్కడికక్కడ జరగవలసిన తనిఖీల విషయాన్ని మరింత వెనలుబాటు ధోరణిని కనబరచాలన్నారు.

పశ్చిమ ఇరియన్‌కి శ్రీనరసింహం ప్రయాణం వాయిదా

విశాఖ, జనవరి 15

విశాఖ ప్రధాన కార్యదర్శి కార్యవర్గ అధిపతి అయిన సి. వి. నరసింహం, పశ్చిమ ఇరియన్‌కి తన ప్రయాణాన్ని పరిహారకోర్టులు వాయిదా వేసుకున్నారని నిన్న వెల్లడయింది.

శాంతి పరిరక్షణ దృష్ట్యా నూ, ఇండోనేషియా విదేశాంగశాఖ ఉపమంత్రి త్వరలో న్యూయార్క్ రానుండడంవల్లనూ, ఈయన తన్నగరయాణం వాయిదా వేసుకున్నారని తెలుస్తుంది

పశ్చిమ ఇరియన్ విశాఖ అధీనంలో ఉండే గరిష్ఠ రవదళ మే మొదటి తేదీతో పూర్తిఅవుతుంది ఆరోజునుండి అది ఇండోనేషియా అధికారం కిందికి వస్తుంది

బొలీవియా కొత్త రాయబారి న్యూఢిల్లీరాక

న్యూఢిల్లీ, జనవరి 14

భారతదేశంలో బొలీవియా కొత్త రాయబారిగా నియమించబడిన మారియో సాంచెజ్ వయిరియారే శనివారం ఢిల్లీకి చేరుకొన్నారు. భారతదేశంలో బొలీవియా రాయబార కార్యాలయం ఇక్కడ ఏర్పాటుచేస్తారు.

సింహళంకు శ్రీమతి సిరిమావో పయనం

న్యూఢిల్లీ, జనవరి 15

సింహళప్రధాని శ్రీమతి సిరిమావో ఈవేళ ఉదయం బొంబాయిమీదుగా సింహళానికి బయలుదేరి వెళ్ళారు.

పాలమ్ విమానాశ్రయంలో ఆమెకు రాజలాంఛనాలతో వీడ్కోలు లిచ్చారు. ఆమెకు వీడ్కోలివ్వడానికి విమానాశ్రయానికి ప్రధాని నెహ్రూ కూడా వచ్చారు

విమానంఎక్కి వెళ్ళిపోయేముందు శ్రీమతి సిరిమావో పైనికవందనాన్ని స్వీకరించారు

గురజాడ రచనలు రష్యన్ భాషలో ప్రచురణ

మాస్కో, జనవరి 15

సోవియట్ దేశంలో యింతవరకూ కొద్దిమంది సాహితీ పరిశోధకులకు మాత్రమే తెలిసివుండిన మహాకవి గురజాడ అప్పారావుగారి రచనలు యిప్పుడు మొట్ట మొదటిసారిగా రష్యన్ భాషలో ప్రచురింపబడ్డాయి.

ఈ సంపుటంలో మహాకవి గేయాలు, కథలే గాక వారి ప్రఖ్యాత నాటకం "కన్యాశుల్కం" కూడా చేరి బయిలుదేరింది ఈ రచనలన్నీ తెలుగు నుండే అనువాదం చేయబడ్డాయి.

తెలుగు సాహిత్యంలో నూతన వికాసకు మార్గంవేసి, వ్యవహారిక భాషలో రచనలను జరిపి, సాహిత్యాన్ని సామాన్య ప్రజలకు అందుబాటులోకి తెచ్చినవారుగా పరిగణింపబడుతున్న శ్రీ అప్పారావుగారి రచనల సంపుటంగా ప్రశంసింపబడటానికి ముందు సోవియట్ దేశంలో వారి రచనలను గురించి పరిశోధనలు కొనసాగాయి

ఈ సంపుటిని తయారు చేయటంలో భారతీయ రచయితలు, సాహిత్య విమర్శకులు సోవియట్ పరిశోధనలకు అత్యంతంగా తోడ్పడ్డారు.

శాంతిరక్షణ కనువైన చర్యలకు భారతదేశ సంసిద్ధత

కొలంబోదేశాల ప్రతిపాదనలపై చర్చల అనంతరం సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 13

"దేశంయొక్క ఆత్మగౌరవానికి అనుగుణంగా శాంతి రక్షణకు అవసరమయిన చర్యలను తీసుకోడానికి భారతదేశం సంసిద్ధమేన"ని భారత ప్రధాని నెహ్రూ, కొలంబో సమావేశం ప్రతినిధి వర్గాల నాయకులకు తెలియజేశారని నేడు ఢిల్లీ చర్చలు ముగిసిన సందర్భంలో వెలువడిన సంయుక్త ప్రకటన తెలుపుతూంది

భారత-చైనా సరిహద్దు తగాదాపై కొలంబో సమావేశం చేసిన సూచనలను గురించి, ఆ సమావేశం తరుపున సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో, ఐక్యఅరబ్బు రిపబ్లిక్ ప్రధాని అలీసాబ్రి, ఘనా న్యాయ శాఖామంత్రి ఒఫోరి అట్టాలు భారత ప్రధాని నెహ్రూతో జరిపిన సంప్రతింపులు నేడు ముగిశాయి

కొలంబో సమావేశంలో పాల్గొన్న దేశాలు చొరవ తీసుకొన్నందుకు భారత ప్రభుత్వం హర్షిస్తున్నదనీ, కొలంబో సమావేశ ప్రతిపాదనలనూ, వాటిపై వివరణలనూ భారత పార్లమెంటు ఎదుట పెడతానని ప్రధాని నెహ్రూ, ఆయనకు బాయకులకూ తెలిపారని, ఈ సంయుక్త ప్రకటన తెలుపుతూంది పార్లమెంటు చర్చించిన తరువాత, ఈ ప్రతిపాదనలపై తమ తుది జవాబును కొలంబో సమావేశానికి అందజేసామని కూడా ప్రధాని నెహ్రూ తెలిపారన్నది

సంయుక్త ప్రకటనలో ఇలా ఉంది

"సింహళ ప్రధాని గౌరవనీయులు శ్రీమతి సిరిమావో బండారనాయకె, సింహళ విదేశాంగ రక్షణ శాఖల పార్లమెంటరీ కార్యదర్శి ఫెలిక్స్ బండారనాయకెతో సహా, భారత-చైనా సరిహద్దు తగాదా శాంతియుత సంప్రతింపులద్వారా పరిష్కారమయేందుకు కొలంబో సమావేశం చేసిన సూచనలను వివరించేందుకై, నేడు ఢిల్లీ వచ్చారు ప్రధానులగవ తేదీవరకు ఉన్నారు ఎక్కడ ఉన్న సమయంలో శ్రీ ఐక్య అరబ్బు రిపబ్లిక్ ప్రధాని

(మిగతా 8 వ పేజీలో)

లెబనాన్ ప్రధాని రాక

న్యూఢిల్లీ, జనవరి 15

లెబనాన్ ప్రధానమంత్రి శ్రీ రాషిద్ కరమి భారతదేశ పర్యటనకై నేడు ఇక్కడకు వచ్చారు. విమానాశ్రయంలో ప్రధాని నెహ్రూ ఆయనకు స్వాగతం చెప్పారు.

ఎప్పుడు భారతదేశం వచ్చే సదవకాశం లభిస్తుందా అని తాను ఎదురుచూశానని, తన కోర్కె నేటికి సఫలం అయ్యిందని ఆయన అన్నారు

తన భారతదేశ పర్యటన లెబనాన్ - భారతి స్నేహ సంబంధాలను మరింత దృఢతరం చేయడానికి తోడ్పడుతుందని తాను భావిస్తున్నానన్నారు

భారతదేశంలోఉన్నా తన ఇంటివద్ద నున్నట్లు ఉన్నదని ఆయన అన్నారు.

విమానాశ్రయం లెబనాన్, భారతదేశ జాతీయ కెండాలతో అలంకరింపబడింది ఢిల్లీ మేయరు లెబనాన్ ప్రధానిని పూలమాలాంకృతుణ్ణి చేశారు

విమానాశ్రయానికి వచ్చిన వివిధ మంత్రులతోను, ఉన్నతోద్యోగులతోను కరచాలం అనంతరం ఆయన సైనిక వందనం స్వీకరించారు.

విమానాశ్రయం నుండి ప్రధాని నెహ్రూతో రాష్ట్రపతి భవనానికి బయలుదేరి వెళ్ళారు

పదిరోజులపాటు భారతదేశంలో పర్యటన

ఆయన భారతదేశంలో పదిరోజులపాటు పర్యటించుతారు.

లెబనాన్ ప్రధానమంత్రి మూడు రోజులు రాజధానిలో వుండి, ఆ తరువాత నంగల్, ఆగ్రా, హైదరాబాద్, బెంగుళూరు, బొంబాయి, అజంతాలను సందర్శించుతారు

జనవరి 16వ తేదీన ఎర్రకోటవద్ద ఢిల్లీ పౌరులు ఆయనకు పౌరసన్మానం జరుపుతారు.

జనవరి 28 వ తేదీన ఒక ప్రత్యేక స్వాగతోత్సవం జరిపి లెబనాన్ ప్రధానమంత్రికి ఉస్మానియా యూనివర్సిటీవారు డాక్టరేట్ ప్రదానం చేయనున్నారు.

నేటి విపద్దశలో నైనా నగలు కొనవద్దు

మహిళలకు బంగారం కంట్రోలుబోర్డు అధ్యక్షుడు శ్రీ జి. బి. కోటక్ విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 14

బొంబాయిలో బంగారం మార్కెటులో నగల కొనుగోలుకు రోజురోజుకూ వొత్తిడి ఎక్కువకావటంవల్ల 10 గ్రాముల తూకంగల బంగారం ధర ప్రభుత్వం నిర్ణయించినరేటు రు 102 75 న పైకి లేగా, మూడు లేక నాలుగురెట్లు పెరిగిన మజూరీతో కలిపి వెడదిరు 120 లకు పెరిగింది

అందువల్ల కనీసం అత్యవసర పరిస్థితి అమల్లోవున్న కాలంలో సైనా-బంగారు నగలు కొనడంమానుకొని, పాత నగలు, ఆభరణాలు ధరించుకోడానికి స్త్రీలు మొగ్గుచూపించాలని బంగారం కంట్రోలు బోర్డు అధ్యక్షుడు శ్రీ జి. బి. కోటక్ నేడొక ప్రకటన ద్వారా మహిళలకు విజ్ఞప్తి చేశారు

అంతేగాక, మహిళలు తమ కుమార్తెల వివాహం సందర్భంగా బంగారపు కట్నం బంగారం రూపంలో కాక, బంగారం బాండ్లరూపంలో యివ్వాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు

బంగారం కంట్రోలుబోర్డు ఈ నెల 18, 19 లలో బొంబాయిలో సమావేశమై గత వారంలో బంగారంపై కొత్తగా కంట్రోలు విధించినప్పటినుంచి దేశంలో యేర్పడ్డ పరిణామాలను పునర్విమర్శన చేస్తుంది.

ఆయన తన ప్రకటనలో, ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో బంగారు నగలు కొనకుండా వుండటమే దేశభక్తి అని ఎంచుకొంటుందనీ, బంగారు నగలు ఉపయోగించుకోవడాన్ని గాని, లేదా కొత్త నగలు కొనడాన్ని గాని ప్రభుత్వం నిషేధించలేదనీ, అయితే 14 క్యారెట పన్నెతుమించి కొత్త ఆభరణాలను చేయించుకోవద్దని హెచ్చరించ మే నిర్ణయించిందని ఆయన అన్నారు అంచేత 14 క్యారెటుకు మించకుండా నగలు కొనదలచినవారూ కూడా దేశానికి సేవచేస్తున్నట్లేని ఆయన ఈ ప్రకట

(మిగతా 8 వ పేజీలో)

అడగాలి! అడగాలి!
అకలిబాధలు పోవాలంటే
మనమంతా ఏకంకావాలి
శ్రీవిజయగోపాల్ వారి
"చిట్టి తమ్ముడు" చూడండి
దర్శకత్వం తిలక్ * సంగీతం పెండ్యాల
పూర్ణా థియేటర్
REVATHI

దూమపాన ఆరోగ్య
పొగమేఘాలు — మీరాకకు నిదర్శనమా!
ఉత్తరాపేక్షగల కార్యాలయమునకు వ్యాపార నిమిత్తం వెళ్లినప్పుడు మీ ఆగమన సూచకంగా తప్పనిసరి సిగరెట్ పొగమేఘాలుగాని, మీ రాకకు నిదర్శనంగా నేలమీద సిగరెట్ పీకలు అగ్గిపుల్లల శ్రేణిగాని దూరిగా వుండ అవసరం లేదు
దూమపానమునకు బహుళీకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి
పనామా
Panama 20 CIGARETTES
మంచి చివరి దమ్ము వరకూ మంచిది
త్రిపుర కి మిత్రులు కర్తలు
సోర్సెస్ టొబాకో కంపెనీ ప్రైవేటు లిమిటెడ్
కలకత్తా 26
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

విశాలాంధ్ర

శుభసూచన

శ్రీమతి బండారనాయకే శాంతి యాత్ర జయప్రదమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి

'కొలంబో రాజ్యాల ప్రతిపాదనలు, వాటి వివరణ చూస్తే, మొత్తం మీద సెప్టెంబరు 8, 1962 తర్వాత చైనా జరిపిన దురాక్రమణ అంతమవుతుంది' అనే అభిప్రాయానికి భారత ప్రభుత్వం వచ్చినట్లు తెలుస్తున్నది

కనుక ఈ ప్రతిపాదనలను భారత పార్లమెంటు ఆమోదానికి నివేదించాలని కేంద్ర మంత్రి వర్గం నిశ్చయించింది కూడా

భారత దేశంపై చైనా జరిపిన దురాక్రమణ అంతమై భారత దేశానికి గౌరవ ప్రదమైన శాంతి ఏర్పడాలని వాంఛించే ప్రతి ఒక్కరూ ఈ పరిణామాలకు సంతృప్తి వెలిబుచ్చగలరు

ఈ ప్రతిపాదనల ప్రాతిపదికపై మన స్థిరశాంతి ఏర్పడుతుందా? లోగడ జరిపినట్లే తిరిగి చైనా మనపై మరొక దాడి జరపదనే నమ్మకమేముంది? అనే ప్రశ్నలు ఉదయించవచ్చు

ఒకసారి అనుకొని విధంగా ఆకస్మిక దురాక్రమణకు గురియైన భారతప్రజ, ఏది ఎమైనా తిరిగి అలాంటి ప్రమాదం జరగరాదు అని ఆశించడం పూర్తిగా సబబు కనిపిస్తుంది. కర్తవ్యంకూడా.

కాగా చైనాదురాక్రమణ జరిగిన తర్వాత భారతదేశంలోనూ, విదేశాలలోనూ గొప్ప మార్పువచ్చింది

భారతప్రజ ఏకకంఠంతో చైనా దురాక్రమణను ఖండించి భారత ప్రభుత్వ రక్షణవిధానాలకు అండదండల నిచ్చింది ప్రపంచంలోని కమ్యూనిస్టు రాజ్యాలలో, కమ్యూనిస్టుపార్టీలలో అత్యధికులు, భారత దేశంపట్ల చైనా ప్రదర్శించిన వైఖరినితీవ్రంగానిరసించి, ఖండించారు

ఈ రెండు పరిణామాలు చైనా వారు ఊహించనివి ఈ కారణాల వల్లనే వారు తమ సేనలను ఉపసంహరించుకున్నారు ఇందువలననే కొలంబో ప్రతిపాదనలకు వారు సుముఖత వెలిబుచ్చారు.

అత్యంత క్లిష్టపరిస్థితిలోనైతేం, తటస్థంధానానికి భారత ప్రభుత్వం తట్టుబడి ఉండటం వలననే ప్రపంచ ప్రజాభిప్రాయం మనకు సముఖమైంది ఇప్పుడూ, ఇక ముందుకూడా ఈ విధానమే భారతదేశానికి శ్రీరామరక్ష

కొలంబో ప్రతిపాదనల పూర్తి స్వరూపం తెలియక పోయినా స్థూలంగా వాటి సారాంశం ఇదీ అనుబంధానికి పొక్కుతూనే ఉంది

నేపాల్ మాక్‌మాహన్ రేఖ భారత దేశానికి ఎరిహద్దు లడక్‌లో, సెప్టెంబరు 8 కి పూర్వమున్న స్థితి అని భారత దేశం విరోధించిన రేఖకు, చైనా ఉప సంహరించుకోవాలి భారత సేనలు ప్రస్తుతమున్న స్థానాలలోనే ఉంటాయి లడక్‌లో తామాక్రమించుకున్న 43 భారత గస్తీ కేంద్రాలనుచైనా ఖాళీచేస్తుంది అయితే భారత సేనలు వాటి విషయంలో పునరాక్రమించుకోవు

ఇవి స్థూలంగా కొలంబో ప్రతిపాదనలు ఇందుకు చైనా ఇదివరకే సుముఖత వెలిబుచ్చింది ఇప్పుడు భారతప్రభుత్వం కూడా అనుకూల్యం వ్యక్తంచేసింది

దురాక్రమణ అంతమై పరిహద్దుపై ఉభయదేశాలు చర్చలకు ప్రక్రమించడానికి ఈ ప్రతిపాదనలు సాయపడతాయి

కొలంబో ప్రతిపాదనలు చర్చలకు ప్రాతిపదిక మాత్రమే ఇదే అంతిమ పరిష్కారం మాత్రంకాదు

నేపాల్ రంగంలో ధోలా, లాంగ్జూల విషయంలో చైనావైఖరి అనిర్దిష్టంగా ఉంది వాటి విషయమై కొలంబో రాజ్యాలు చైనా నుండి మరికొంత వివరణ పొందటానికి ప్రయత్నిస్తాయి

ఈ అన్ని కారణాల వలన కొలంబో ప్రతిపాదనలను భారత పార్లమెంటు ఆమోదానికి నివేదించాలని కేంద్రమంత్రి వర్గం చేసిన నిర్ణయం ఎంతో సముచితమైనది గౌరవప్రదమైన శాంతికి భారత ప్రభుత్వ సంసిద్ధతను సదా వ్యక్తం చేస్తున్న నెహ్రూవిధానానికి ఇది మరొక విజయం

పార్లమెంటు మరొక ఆరురోజులలో సమావేశమౌతుంది ఈ వారంరోజులలో ఈ ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయం వ్యక్తమౌతుంది అది అవసరం కూడా చైనాతో ఎట్టిసంభాషణలు కూడదనే వారలు, టిబెటుపైకి సేనలను పంపాలని కలలుగనేశక్తులు దేశంలో లేకపోలేదు స్వతంత్ర పార్టీ, జనసంఘంవంటి పార్టీలు భారత ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాన్ని మార్చించటానికి, కొలంబో ప్రతిపాదనలు చర్చలకు సైతం ప్రాతిపదికలు కావనే ధోరణిలో ఆందోళనచేసి, ప్రభుత్వంపై గట్టి ఒత్తిడి తేవటానికి ప్రయత్నించి తిరుతాయి

ఈ శక్తుల ప్రతిఘటనను ఎదుర్కొని, భారత ప్రభుత్వ విధానానికి పార్లమెంటు ఆమోదం లభించేటట్లు చూడవలసిన బాధ్యత ప్రజాతంత్ర శక్తులపై వున్నది

దేశ రక్షణ కవచమైన పర్వ పన్నాహాలను ప్రభుత్వం నిరంతరమూ చేసుకుంటూనే ఉండాలి అవిషయంలో ఏమరుపాటుకూడదు దాంతోపాటు, ప్రపంచ ప్రజాభిప్రాయం, భారత వాదనకు సుముఖంగా మారిన విషయాన్ని, కొలంబో ప్రతిపాదనలు మొత్తం మీద సెప్టెంబరు 8 పూర్వపు పరిస్థితి పునరుద్ధరణకు దగరగా ఉన్న అంశాన్ని గమనించాలి ఈ ప్రతిపాదనకు చైనా వెలిబుచ్చిన సుముఖతకు కారణంప్రపంచప్రజాశక్తులు చైనాపై తెచ్చిన ఒత్తిడేనని కూడా గుర్తించాలి

ఈ పరిణామాలన్నిటిని ప్రశాంతంగా ఆలోచించినపుడు, భారత ప్రజలు, కేంద్ర ప్రభుత్వం నేడు తీసుకున్న నిర్ణయానికి ఆమోదం వెలిబుచ్చుతారనే మా విశ్వాసం

శ్రీమతి సిరిమావో సమాజవికాస కేంద్రం సందర్శన

న్యూఢిల్లీ, జనవరి 14

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో ఇక్కడికి 8 మైళ్ళదూరంలోవున్న పంజాబులోని కొత్తగా ఏర్పడిన కమ్యూనిటీ ప్రాజెక్టు కేంద్రాన్ని సందర్శించారు.

ఆమెతోపాటు శ్రీ ఫెలిక్స్ బండారనాయకే వెళ్ళారు

భారత ప్రభుత్వం తరపున కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ బి యస్ మూర్తి వారివెంట వెళ్ళారు

శ్రీమతి సిరిమావో అక్కడ స్కూలు పిల్లలు చేసిన శారీరక వ్యాయామం, పశువైద్యశాలలో పశుప్రదర్శనలను చూశారు

ఆమె ఒక ఆయుర్వేద ఆసుపత్రిని, ఒక సహకార స్టోర్స్‌ను, ఆరోగ్య కేంద్రాన్ని, గ్రామంలోని మహిళా మండలి కేంద్రాన్నికూడా చూశారు

మహిళామండలి కేంద్రంలోని స్త్రీల సమావేశంలో ఆమె ప్రసంగిస్తూ, భారతీయ గ్రామసీమల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి తాము చాలా సంతోషించానన్నారు సింహళంలో కూడా ఇక్కడివలెనే సామాజికాభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయనీ, ఉభయ దేశాలు ఒకరి అనుభవాన్ని తీసుకొని మరొకరు లాభపడతారనీ చెప్పుకుని తన తోటాంటి సందేహమూ లేదని ఆమె అన్నారు.

ఆసియాలో అభివృద్ధికోసం కృషి జరుపుతున్న రెండు మహా దేశాలు ఒకదానితో మరొకటి పోరాడుకోవడం చూచి తాను తీవ్రమైన ఆందోళనకు చెందానని శ్రీమతి సిరిమావో అన్నారు.

భారత - చైనా మధ్య యుద్ధం జరిగితే అది వాటికేగాక ఆసియా అంతటికీ నష్టం జరుగుతుందని ఆమె అన్నారు

తమ అభివృద్ధి కార్యక్రమం కొనసాగాలనుకొంటే శాంతి తప్పని సరిగా అవసరమన్నారు.

తమ పరిస్థితి తగాదాకు సంప్రతింపుల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి దారితీసేదిగా ఉభయ దేశాల ప్రధాన మంత్రులకు విజ్ఞప్తి చేసేందుకు తాను తాను చైనా, భారతదేశాలను సందర్శించానని, తాము తమ విజ్ఞప్తిని నేటికంగలనని ఆశాభావం గలదని శ్రీమతి సిరిమావో అన్నారు.

పిడివాదానికివ్యతిరేకంగా పోరాటం; పార్టీ ఐక్యతకై నిర్విరామకృషి

ఈ రెండూ అజయ్ కృషిలోని ముఖ్యాంశాలని

ఛైర్‌మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే వివరణ

[అజయ్‌ఘోష్ మొదటి వర్ధంతి సందర్భంలో భారత కమ్యూనిస్టుపార్టి అధ్యక్షుడు శ్రీ యస్ ఎ డాంగే "న్యూఏజ్" పత్రికలో ప్రాసిన ఈవ్యాసంలో పిడివాదానికి వ్యతిరేకంగా పోరాడేందుకు పార్టి ఐక్యతను కాపాడేందుకు అజయ్ అహోరాత్రులు కృషిచేసి, చాలవరకు జయప్రదమయ్యారని, నేడున్న క్లిష్టదశలో పార్టిని తిరిగి ఐక్యపరచుకోవడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడమే పార్టి సభ్యుల ప్రధాన కర్తవ్యమని వివరించారు-]

"అజయ్‌ఘోష్ మొదటి వర్ధంతి సందర్భంలో నన్ను ఏమైనా వెప్పమని అడగాడు చాలా చెప్పవచ్చు, అయితే నా మనస్సుకు తట్టే అత్యంత ప్రధాన విషయం మేమిటి?

అజయ్ మొదటివర్ధంతి సమయంలో భారత - చైనా ఘర్షణతో ఆయన పార్టీ ఐక్యతకోసమైతే కృషిపడి పనిచేసారో, దీన్నైతే సంరక్షించడానికి ఆయనఎల్లాగో ఆ పార్టీ ఐక్యతకు తీవ్రమైన సంక్షోభ ప్రమాదం మీర్చింది

పండ్రెండు సంవత్సరాల క్రితం 1951 లో అజయ్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యారు. పార్టీ సంక్షోభంలో వున్నప్పుడు ఆయన ఆ సాహసంలోకి వచ్చారు పార్టీకి "దళవారీ"వస్తున్నదని చెప్పబడే మరో సంక్షోభంలో పార్టీ చిక్కుకొన్నప్పుడే ఆయన ఆ స్థానంలో వుంటూ దాని పోరాడి పోయారు. కానుపక్షమే అయినా దాని పరిష్కారానికి ఆయన ఆ సాహసం చేసారు. అయితే, ఎన్నికల ముందు భారతదేశ పరిస్థితులను అంచనా వేస్తూ తన ప్రఖ్యాత ఇంటర్వ్యూ ఇచ్చిన నూతన సందర్భంలో ఆయన మృతి చెందారు.

1951 లో అజయ్ కార్యదర్శిత్వాన పార్టి కేంద్రకమిటీ తన ఎన్నికల ప్రణాళికను, ఎత్తుగడలను రూపొందించినప్పుడు గర్వించదగిన తెలంగాణా రైతాంగ పోరాట జారసత్వంవుంది అంతేకాదు రిపబ్లిక్ మొదటి పార్లమెంటులో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పి దానిని అనులజయపుతోవాలకే ఆకేక్షన జనసామాన్యంలో వుంది ఆ ఎన్నికల్లో మనం పొందిన విజయాలకు మితవాద అభివృద్ధి నిరోధకవర్గాలు ఆశ్చర్యం పొందాయి, మాలో కొంత మందిమి కూడా ఆశ్చర్యం పొందాం

పది సంవత్సరాల అనంతరం తృతీయ జనరల్ ఎన్నికలకోసం పర్యటన జరుపుతున్నప్పుడు అజయ్ చనిపోయారు పార్టి యింతకుముందుకంటే బిన్నమైంది తత్ఫలితంగా విజయవాడ మహాసభలో రాజకీయ తీర్మానాన్ని విస్తృతంగా ఆమోదించారు.

ఐక్యత అనంతరం తిరిగి సంక్షోభం

కాని మరొకవైపున పార్టి చీలిపోయింది. వామపక్ష ఒంటెత్తు విధానం మరోసారి విజృంభించింది వ్యక్తి పూజ అనంతరం అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో తిరెత్తిన విభేదాలను ఆధారం చేసుకొని, ఈసారి సంక్షోభం మూలంలోకి వెళ్లి తీవ్రతరం కాజొచ్చింది

1960 లో మాస్కోలో జరిగిన 81 పార్టీల మహాసభలో పాల్గొన్న పార్టి ప్రతినిధి వర్గానికి అజయ్‌ఘోష్ నాయకత్వం వహించారు. మన ప్రతినిధివర్గం ఏకాభిప్రాయాన్ని వెలిబుచ్చింది ఆ మహాసభలో అంతర్జాతీయ డాక్యుమెంటు ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

కాని ఒక్క సంవత్సరం లోపులోనే ఐక్యత చెడిపోయింది మళ్ళీ ఇప్పుడంతా కొడవకింది తయారైంది. "ఆధునిక రివిజనిజాన్ని" అనుసరించుతున్నారనీ, లాంగుబాటు తత్వాన్ని ప్రదర్శించుతున్నారనీ చైనా ఇతరులను నిందించుతోంది కామపక్ష ఒకసాహస విధానాన్ని, అవకాశవాదాన్ని చేబట్టిందని చైనాను యితరులు నిందించుతున్నారు

మార్క్సిజం - లెనినిజం యొక్క నిర్వచనాన్ని తామ కాపాడుతున్నామని చైనా పార్టి చెప్పుకొంటున్నది ఇతరులంతా రెండు ఇంటర్నేషనల్‌కు సంబంధించినవారంటూ, అలాంటి వారి నుండే మార్క్సిజాన్ని కాపాడేందుకు పూర్వం లెనిన్ వారినుండి విడిపోయారని చెప్తుతోంది అలా వారినుండి తాను విడిపోగలనని బెదరించుతోంది ఎవరినైతే మన ఆందోళనకు చెందానని శ్రీమతి సిరిమావో అన్నారు.

భారత - చైనా మధ్య యుద్ధం జరిగితే అది వాటికేగాక ఆసియా అంతటికీ నష్టం జరుగుతుందని ఆమె అన్నారు

తమ అభివృద్ధి కార్యక్రమం కొనసాగాలనుకొంటే శాంతి తప్పని సరిగా అవసరమన్నారు.

తమ పరిస్థితి తగాదాకు సంప్రతింపుల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి దారితీసేదిగా ఉభయ దేశాల ప్రధాన మంత్రులకు విజ్ఞప్తి చేసేందుకు తాను తాను చైనా, భారతదేశాలను సందర్శించానని, తాము తమ విజ్ఞప్తిని నేటికంగలనని ఆశాభావం గలదని శ్రీమతి సిరిమావో అన్నారు.

నేడు మన ప్రధాన కర్తవ్యమైంది

ఫలితాలు ఆయన చూడలేకపోయారు

ఎన్నికల్లో ఇంతకుముందు కంటే మనం బాగానే చాలా అయితేఅభివృద్ధి నిరోధకులుకూడా బలమైన స్థానాలను గుంజుకోగలిగారు ఈ ఫలితాలను చూడే వరకూ అజయ్ బ్రతికివుండలేదు మితిమీరిన ఎనిమిది తిప్పి, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం, విరామమెరుగనిపని, ఆందోళన-ఇవన్నీ ఆయన గుండెజబ్బును అధికం చేయడానికి కారణమయ్యాయి. 1962 జనవరి 18 న తేదీన ఆయన కన్నుమూశారు.

ఎన్నికల్లో మనం విజయమూ, విజయాలను సాధించగలిగాం కాని, ఏవిధంగానైతే పనిచేస్తున్నామో నిర్మించడానికి అజయ్ ప్రయత్నించి, కొంతవరకు జయప్రదమయ్యారో అది భారత-చైనా ఘర్షణవలన దెబ్బతిన్నట్లు కనపడుతున్నది

అందువలన నేడు, వర్గాంతి సమయంలో మనం అతి క్లిష్టసమస్య అయిన పార్టీసమస్యను గురించి, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్నిగురించి మనం మరొకసారి ఆలోచించవలసివుంది అంతర్జాతీయంగా 1930 సంవత్సరంలో సాధించిన ఐక్యతనూ, జాతీయంగా, 1951 లో విజయవాడ మహాసభలో సాధించిన ఐక్యతను మరొకసారి తిరిగి మనం నెలకొల్పుకోవాలి

ఐక్యతను సాధించుకోగలం

మనకు సంబంధించిన పరిమితమైన బాధ్యతనైనా కనీసం నెరవేర్చగలిగిన సాధనం మనవద్దవున్నదా? మనవద్ద ఉంది అజయ్‌కు గల నిస్వార్థత, పోర్కు మన అందరిలోవుండి, మాటాలకు కట్టుబడి, సరియైన పార్టి పద్ధతులను అనుసరించిన పక్షంలో మన ఐక్యతను తిరిగి నెలకొల్పుకొని మన లక్ష్యాన్ని, మన వర్గాన్ని మంచి భవిష్యత్తుకు తీసుకొని వెళ్ళగలం

ఎదేండ్లక్రిందట అజయ్ నాయకత్వానికి వచ్చిన ప్రమాదంగాని, ఆతరువాత పదేండ్లకు ఆయన చనిపోయిన పరిస్థితుల్లోగాని, ఎలాంటి సంక్షోభాన్ని అయినా మార్క్సిజం - లెనినిజం అధిగమించగలదు

మానవుడు పోతాడు, అయినా మానవజాతి మనగలుగుతుంది; ముందుకు సాగిపోతుంది. జనవరి 9

మరో 10 లక్షలటన్నుల పంచదార ఉత్పత్తి

అవసరమని కేంద్ర వ్యవసాయ శాఖాధికారి ప్రకటన

సాంగ్లీ, జనవరి 14

విదేశీ మారకద్రవ్యం సంపాదించడం కోసం దేశంలో ఇప్పుడు ఉత్పత్తి చేయబడే 25 లక్షల టన్నులకాక, అదనంగా మరో 10 లక్షల టన్నుల పంచదారను ఉత్పత్తి చేయవలసి వుంటుందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ యల్ జి రాజ్‌వాడే నేడిక్కడ చెప్పారు.

సహకార పద్ధతిపై నడపబడే పంచదార ఫ్యాక్టరీల ప్రతినిధుల మొదటి జాతీయ సదస్సును ప్రారంభిస్తూ, తక్కువ ధరకు పంచదార ఉత్పత్తి ఆయే లా చూడాలని లాభదాయకంగావుండే పరిశ్రమ అయ్యేపక్షంలో పంచదార నుండి సారాయి తయారు చేయడానికి కూడా ప్రభుత్వం వెనుకాడకూడదని ఆయన సూచించారు

ఈ ఎనిమిదేళ్ళ కాలానికి ముద్రాసు రాష్ట్రం సహకార పద్ధతిపై పంచదార ఫ్యాక్టరీల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎ యస్ రాజగోపాల్ నాయుడు అధ్యక్షత వహించారు

ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముద్రాసురాష్ట్రంలో 1951 లో మూడే మూడున్న సహకార పంచదార ఫ్యాక్టరీలు 1962 నాటికి 57 అయ్యాయని, వీటిలో 34 ఫ్యాక్టరీలు ఉత్పత్తిని ప్రారంభించి ఇప్పటికి 4.70 లక్షల టన్నుల పంచదారను ఉత్పత్తి చేశాయని ఆయన తెలియజేశారు.

భారతదేశం నుండి పంచదారకు దిగుమతి చేసుకొనే దేశాలలో ఎక్కువభాగం మధ్యతరగతి పంచదారకు గిరాకీ ఎక్కువగా వుంటున్నదనీ, అందువల్ల బొంబాయి, ముద్రాసు, కలకత్తా వంటి రేవుపట్టణాల సమీప ప్రాంతాలలో వుండే పంచదార ఫ్యాక్టరీలను మధ్యతరగతి పంచదార ఉత్పత్తికోసం చేయాలి యిందితే బాగుంటుందని ఆయన సూచించారు

సహకార రంగంలో పంచదార ఉత్పత్తిలో అభివృద్ధి సాధించినందుకు ఆయన మహారాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు.

తొలుత, మహారాష్ట్ర సహకార పంచదార ఫ్యాక్టరీల సంఘాధ్యక్షులు శ్రీ వి బి పటేల్ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు

పారిశ్రామిక-వ్యవసాయిక రంగాలమధ్య సమన్వయం అవసరం

కలకత్తా, జనవరి 14

భారతీయ వ్యవసాయాన్ని పరిశ్రమలతో సమన్వయించి అభివృద్ధి చేయాలనీ, ప్రస్తుతం పరిశ్రమలు, వ్యవసాయం విడివిడిగా ఉంటున్నాయనీ అది మంచిది కాదనీ ప్రఖ్యాత భారత ఆర్థిక శాస్త్రవేత్త రాధాకుముద్ ముఖర్జీ నేడిక్కడ అన్నారు.

పశ్చిమ బెంగాల్ ఆర్థిక అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఏర్పాటయిన "ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో మూడవప్రణాళికాభివృద్ధి" అనే అంశం పైమాట్లాడుతూ, యుద్ధ ప్రయత్నం ఈ ప్రణాళికాభివృద్ధి అన్నదూడా కనీస అవసరాల పట్లయిమీద ఆధారపడి ఉంటుందన్నారు

అధికాహారోత్పత్తికి చిన్న కమతాలు పెద్ద ఆటంకంగా తయారయి, అన్ని ప్రయత్నాలను విఫలం చేస్తున్నాయి అందువల్ల ఏమాత్రం అభివృద్ధి జరగాలన్నా ముందు లాభదాయకమయిన కైకల్యం గల కమతాలు ఉండటం, ఏర్పాటు చేయటం అవసరం,

ప్రతికమతంలో ఫ్యాక్టరీ నిర్మించటం, పాలంపనిని సేనపుడు ఫ్యాక్టరీలలోనే పనిని ఉత్పత్తిని అధికం చేయవచ్చని, నియోగాన్ని పోగొట్టవచ్చని ఆయన అన్నారు.

పశ్చిమబెంగాల్ ఆర్థిక అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు యస్ పి మిత్రా మాట్లాడుతూ, రక్షణ కమిటీకుండు ఎణాళికలు అమలు జరగటం అవసరమని, ప్రణాళికలు పూర్తిగా అమలు జరిగినపుడే రక్షణవ్యవస్థని బలపరిచేలా చేయవచ్చని ఆయన అన్నారు

అజయ్ స్మృతికి ఇటలీ కమ్యూనిస్టుపార్టి జోహారులు

రోం, జనవరి 15

అమరజీవి శ్రీ అజయ్‌ఘోష్ సంస్మరణ సందర్భంలో ఇటలీ కమ్యూనిస్టుపార్టి కేంద్ర కమిటీ తిరపున జి పాకెట్టా ఒక సందేశం పంపుతూ ఇలా అన్నారు

"కామ్రేడ్ అజయ్‌ఘోష్ నాయకత్వాన భారత కమ్యూనిస్టుపార్టి గొప్ప జాతీయ, ఆధునిక పార్టి అయింది సరియైన జాతీయ విధానాన్ని రూపొందించింది భారతీయ శ్రామికవర్గానికి ఇరువదవ సోవియట్ కమ్యూనిస్టుపార్టి మహాసభకు లారిత్రక విలువను ప్రధానమైన మైలురాయిగా చూపినూ, పోషణలోపం జరిగే రాజకీయ పోరాట రంగంలో వారిని ముందుకు తీసుకొని రావడానికి పోరాట లక్ష్యాలను నిర్ణయించింది

"అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోనూ శ్రామికవర్గ ఉద్యమంలోనూ కామ్రేడ్ అజయ్ పేరు పటిష్టమై, ప్రపంచంలో శాంతి, అభ్యుదయం, సోషలిజంలోసం పోరాడేవారందరికీ ఉత్తేజకరమైన ఆదర్శంగా ఉంటుంది"

మరో 8 మంది కమ్యూనిస్టుల విడుదల

పంజాబురాష్ట్రంలో

చండీఘర్, జనవరి 14

ఇటీవల కొంతకాలంక్రితం భారత రక్షణ చట్టం నిబంధనల క్రింద అరెస్టు చేయబడిన ఎనిమిది మంది కమ్యూనిస్టులను విడుదల చేస్తూ పంజాబు ప్రభుత్వం నేడు ఉత్తరువు చేసింది.

శ్రీయుతులు రాంకృష్ణన్ భల్లోలియన్, రోటరీ కుచెందినకిరనాగాయణ్ వాట్, పరశ్ రామ్ (కాంగ్రా), లీలాధర్ జోషీ (సిర్సా), దయాసింగ్ (పేమ్ (ఫిరోజ్‌పూర్), రాజ్‌పాల్ సింగ్ హిస్సార్), ఛనన్ సింగ్ (జలంధర్) శ్రీమతి కమలేశ్ కుమారిలు యీ ఉత్తరువుప్రకారం విడుదల అవుతారు.

ఈ ఎనమందుగురు గత చరిత్రను పరిశీలించిన మీదట నే ఈవిడుదల జరిగింది.

భారత రక్షణ చట్టంక్రింద అరెస్టు చేయబడి ఇంకా జైళ్ళలో నిర్బంధింపబడివున్న కమ్యూనిస్టులు 46 గురు ఉన్నారు.

17 వ తేదీ ఉయ్యూరు బ్లాక్ ప్రారంభోత్సవం

విజయవాడ, జనవరి 15

ఉయ్యూరు నియోజకవర్గ బ్లాక్ కార్యక్రమ (ఎణాళికా కార్యాలయం మంత్రి డాక్టర్ యం చెన్నారెడ్డి ఈనెల 17 వ తేదీ ఉదయం ప్రారంభోత్సవం చేస్తారు రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ యస్ ఆర్ కె శివరామప్రసాద్ వర్మగారు అధ్యక్షత వహిస్తారు.

ఆ ఉదయమే గండిగుంటలో మంచినీటి సరఫరా పథకానికి కూడా ప్రారంభం జరుపుతారు మధ్యాహ్నం పామర్రులో గ్రామ-ఎక్స్‌టెన్షన్ బ్లాకులకు, కోలవెన్నులో పంచాయితీభోజన భవనానికి ప్రారంభోత్సవం జరుపుతారు

తూర్పు బెర్లిన్‌కి గోముల్కా రాక

బెర్లిన్, జనవరి 14

కమ్యూనిస్టుపార్టి కమ్యూనిస్టుపార్టి మహాసభ కేరు మంగళవారంనుండి తూర్పు బెర్లిన్ లో ప్రారంభమవుతుంది. ఈ మహాసభలో పాల్గొనేందుకు పోలెండు కమ్యూనిస్టుపార్టి సోవియట్‌ప్రతినిధివర్గం, పార్టి ప్రధానకార్యదర్శి వ్లాడిస్లావ్ గోముల్కా నాయకత్వాన నేడు తూర్పు బెర్లిన్ చేరుకుంది.

రక్షణ నిధి వసూలు

భోపాల్, జనవరి 14

మధ్య ప్రదేశ్‌లో ఇంతవరకు 8.35 కోట్ల రూపాయలు, 2,67,000 గ్రాం బంగారం రక్షణ నిధికి వసూలయ్యింది ఈ విషయాన్ని మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి బి మండ్లాయి పత్రికలవారికి తెలియజేశారు

9 వ సాహిత్యవారం - 5

ఫిబ్రవరి 2 నుండి 9 వరకు

గురజాడ రచనలు

పరిష్కర్త: అవసరాల సూర్యారావు

వ్యాసచంద్రిక	2.00
మహాకవి డైరీలు	3.00
కొండుభట్టీయం - బిల్హణీయం (నాటకాలు)	1.50
మాటామంతి అవీ ఇవీ	2.75
లేఖలు	2.50
ముత్యాలసరాలు (పాటలు)	1.50
ఆణిముత్యాలు (కథలు)	1.00

గిడుగు రామమూర్తిపంతులుగారి రచనలు

వ్యాసావళి	2.50
బాలకవి శరణ్యం	4.00
ఆంధ్ర పండితుల భిషక్కుల భాషా భేషజం	2.50

కావ్యాలు - పాటలు

మహాప్రస్థానం	శ్రీశ్రీ	1.25
స్వేచ్ఛాసథం (గేయ సంకలనం)		0.50
మల్లారెడ్డి గేయాలు	కజ్జల మల్లారెడ్డి	0.75
కురుక్షేత్రం	వాడలి రామచంద్రరావు	2.50
భువనఘోష	కె. వి. రమణారెడ్డి	0.75
అంగారవల్లరి	"	0.50

లలితకళలు

ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము	బాలాంత్రపు రజనీకాంతరావు	6.00
నర్తనబాల	నటరాజ రామకృష్ణ	3.50
నృత్య రేఖ	"	1.25

బుర్రకథలు

కష్టజీవి	సుంకర సత్యనారాయణ	0.19
అమరజీవి	"	0.25
సీతారామరాజు	"	0.25
రుద్రమదేవి	"	0.37
కర్ణుడు	"	0.37
వీరేశలింగం	"	0.25
అమరజీవి నారాయణరావు	కంతంశెట్టి నారాయణరావు	0.37

గమనిక: మీ మీ కేంద్రాలలో ఎంత విలువగల సాహిత్యం విక్రయించ సంకల్పించారో జనవరి 20 వ తేదీనాటికి తెలియపర్చగోర్తాము.

భవదీయులు,

విశాలాంధ్ర ప్రచురణాలయం,

మాచవరం (P. O) విజయవాడ-4

మరొక పదిహేను రోజుల్లో మిగ్ విమానాల రాక

మాస్కో, జనవరి 15

సోవియట్ 'మిగ్' విమానాలు మరొక పదిహేను రోజుల్లో బొంబాయి చేరుకుంటాయని, మాస్కోలో అధికార వర్గాలవలన తెలుస్తోంది

ఈ విమానాలను నడపడంలో సోవియట్ శిక్షణలో కొంతకాలంగా తర్ఫీదు పొందుతూన్న భారతీయ వైమానికులలో కొందరు శిక్షణను పూర్తి చేసుకొని అప్పుడే భారతదేశం తిరిగి వెళ్ళిపోతూన్న తక్కువవారు ఫిబ్రవరి నెలాఖరులో వెళతారు

ఒకప్పుడు నుండి విమాన కాలంగల "మిగ్" విమానాలు ఒక రవాణా నౌకలో బొంబాయికి బయలుదేరాయి.

సర్వీస్ కమిషన్ డిపార్ట్‌మెంటల్ పరీక్షల ఫలితాలు

హైదరాబాదు, జనవరి 15

ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు నిర్వహించిన డిపార్ట్‌మెంటల్ పరీక్షల్లో ఉత్తీర్ణులయినవారు

ఫిషరీస్ డిపార్టుమెంటు టెస్టు 1
395 640 801 1009 1261 1363 1619 1956 2263 2264

ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటులోని సబార్డినేట్ ఆఫీసర్ల టెస్టు
919 1245
9358 1920 నంబర్లగల కాగితాల పరీక్షా ఫలితాలు తర్వాత తెలియజేయబడుతాయి

ఫైర్‌మెన్‌షిప్ మ్యాన్యుయల్ టెస్టు
1851 మాత్రమే.



ఒంగోలు తాలూకా ఎర్రచెర్లపాలెం గన్నవరం పమితివారు రు 8000 లకు కొని గన్నవరంలోని కేంద్ర పశుపరిశోధనోత్పత్తి సంస్థకు బహూకరించబడిన ఆబోతు. ఇది ప్రపంచ ప్రఖ్యాతిచెందిన కరణి ఆబోతు పంతితికి చెందినది 12-1-63 న కేంద్ర వ్యవసాయమంత్రి డా॥ రాంసుభాగ్ సింగ్‌గారు ఈ ఆబోతును గన్నవరంపమితి అధ్యక్షులు డా॥ పి. ఎల్. రాయుడుగారి వద్దనుండి స్వీకరించి డా॥ పి ఎం ఎక్ నాయకుడు (పశుసంవర్ధకశాఖ అధికారి)గారికి బహూకరించారు. ఈ ఆబోతు సంతతి కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరుల్లో అభివృద్ధి చేయబడుతుంది.

కొలంబో ప్రతిపాదనలు పార్లమెంటుకు నివేదన

సిరిమావో ప్రభృతుల సన్మానసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 13

పార్లమెంటు వచ్చేవారం సమావేశమైనప్పుడు భారత చైనా సరిహద్దు వివాదంపై కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను ఆ సమావేశం ముందుంచుతామని ప్రధాని నెహ్రూ నేడిక్కడ తెలియజేశారు ఈ ప్రతిపాదనలపై తాము ఒక నిర్ణయం తీసుకోదలచక, తీసుకోలేక, పార్లమెంటు ముందుంచాలని తాము అనుకోవడంలేదని తమ అభిప్రాయమేమిటో వారికి తెలియనే తెలియజేశామని శ్రీ నెహ్రూ అన్నారు

శ్రీమతి సిరిమావో, ఆలీసాబ్రీ, అట్టాల గౌరవార్థం నేడిక్కడ జరిగిన పౌరసన్మాన సభలో శ్రీ నెహ్రూ మాట్లాడుతూ పైవిధంగా అన్నారు:

కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను తాము పూర్తిగా పరిశీలిస్తామని సింహళ, ఐక్యఅరబ్ రిపబ్లిక్, ఘనా ప్రతినిధులకు తెలియజేశామని శ్రీ నెహ్రూ అన్నారు. ఈ విషయం అత్యంత ముఖ్యమైన విషయం గనుక దీనిపై పార్లమెంటు ఒక నిర్ణయం చేసుకోవడం సముచితమని అన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు

ఆసియా - ఆఫ్రికా మూడు కేళాల ప్రతినిధులు భారత - చైనా సరిహద్దు సమస్యపై కొలంబో రాజ్యాల ప్రతిపాదనలతో సమావేశం వచ్చారు. ఈ ప్రతిపాదనలను మేము ఎంతో గౌరవభావంతో శ్రద్ధతో పరిశీలించాలని, ప్రతిపాదనలను మేము అత్యంత శ్రద్ధతో పరిశీలిస్తామని వారికి తెలియజేశాం

ఇది చాలా గుర్తించదగిన సమస్యగనుక దీనిని పార్లమెంటు పరిశీలనకు ప్రతిపాదించడం సమంజసం.

అయితే అంతమాత్రం చేత మేము ఈ ప్రతిపాదనలపై ఒక నిర్ణయానికి రాదలచుకోలేదని, రాలేదని వారు భావిస్తున్నారేమో అభిప్రాయాలేమిటో వారికి తెలియనే తెలియజేశాం

ప్రజలచే ఎన్నుకోబడిన పార్లమెంటు సభ్యులున్నారు గనుక యావత్తు విషయమూ వారి ముందుంచాలని కొలంబో రాజ్యాల ప్రతినిధులకు తెలియజేశాం పార్లమెంటు సభ్యులు కలిసి నిర్ణయం, సమస్యపరిష్కారాన్ని తెలిపాలని

ఈ ప్రతిపాదనలపై భారత ప్రభుత్వం ఒక తుదినిర్ణయంయిన్నూ తీసుకోలేదు

చైనా ఈ ప్రతిపాదనలను నిర్దిష్టంగా ఆమోదించలేదు. వారు ఏమిచేసేదీ మేము చెప్పలేం

శాంతి విధానాలకు కట్టుబడి వుంటూ అందుకోసం కృషిచేస్తున్న భారతదేశం ఇటువంటి పొయుధ సంఘర్షణలో ఇరుక్కోవడం చాలా విరుద్ధమైన విషయం కాని మాపై దండయాత్ర జరిగితే మాత్రం ప్రతిఘటనకు నిలుచుండి దానికి తలొగ్గి పడివుండటం సాధ్యం కాదు.

భారతదేశం తన గౌరవప్రతిష్ఠలను, తన విజయాలను రక్షించుకోడానికి నిశ్చయించుకుంది అయితే అదే సమయంలో గౌరవప్రదమైన రాజీకి మేము ఎప్పుడైనా సరే సిద్ధం భారత చైనా సరిహద్దు సమస్యపై చర్చకు ఆసియా ఆఫ్రికా రాజ్యాల సమావేశం గానవడం, శ్రీమతి బండారునాయకే వ్యక్తిగతంగా పెకింగ్, న్యూఢిల్లీలు సందర్శించడం చూసిన వారు కాని శాంతిక్షేమానికి ఎంత ఆతురత పడుతున్నారో వ్యక్తమవుతుంది.

భారత-చైనా దేశాలు రెండింటిని సన్నిహితంగా తీసుకురావాలన్న ఆశయంతో ఉత్తేజితులైన ఈ దేశాల వారి అభిలాష ఎంతో ఘనమైంది అందుచేత అత్యంత గౌరవభావంతో ఈ ప్రతిపాదనలను పరిశీలించకుండా ఉండలేం

ఐక్యఅరబ్ రిపబ్లిక్, ఘనా, సింహళ దేశాలు తటస్థ ప్రపంచానికి చెందినవారే ఈ దేశాలు భారతదేశానికి రావడంలో చాలా ప్రాధాన్యత ఉందని అన్నారు.

భారత దేశం చైనా దురాక్రమణ సాగించడంలో తటస్థ విధానంపై నలుమూలలనుండి విమర్శలు చెలరేగాయి

మనం తటస్థ విధానాన్ని అంటిపెట్టుకొని ఉన్నందుకు మనలను విమర్శించారు ఈ విధానాన్ని వదులుకోవాలని మన దేశంలో అనేకమంది ఆందోళన చేశారు. సైనిక రీత్యా కొన్ని ఎదురుదెబ్బలు మనకి కలిగాయన్నంత మాత్రంచేత మన మూల విధానాలు వదులుకోవాలనిఎక్కడాలేదు

ఈ సమస్యపై తటస్థ దేశాల ప్రతినిధులు ఈ సమయంలో మన దేశానికి రావడం తటస్థ విధానానికి ఎంతో బలం చేకూర్చింది మనం ఈ విధానానికి పవిత్రంగా కట్టుబడి ఉంటాం

విద్యార్థులకు టెలివిజన్ ప్రత్యేక కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 13

ఉన్నత సెకండరీ పాఠశాల విద్యార్థులకొరకు ఆలిండియా రేడియో టెలివిజన్ కేంద్రం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ప్రస్తుత పరిస్థితులమీద, పటాలమీద భారత-చైనా సంబంధాలమీదకూడ ఈ కార్యక్రమం కొనసాగింపబడుతుంది. 8వ తేదీ నుండి విద్యార్థులవరకు ఈ కార్యక్రమాన్ని చూడగలరనిఅనుకొంటున్నారు

గౌరవప్రదమూ, శాంతి యుతమూ అయిన పరిష్కారం సాధ్యం

పౌరసన్మానసభలో శ్రీమతి సిరిమావో ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 13

ఉభయ పక్షాలూ సహృద్భావంతోనూ, చిత్తశుద్ధితోనూ వ్యవహరిస్తే, భారత చైనా సరిహద్దు సమస్యకు ఉభయ పక్షాల మధ్య శాంతియుత సంప్రతింపుల ద్వారా గౌరవప్రదమైన పరిష్కారం చేసుకోగలదని, సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే, నేడు ఆమెకూ, ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీసాబ్రీకీ, ఘనా న్యాయశాఖమంత్రి ఒఫోరి అట్టాకూ ఢిల్లీ రాష్ట్రపతిభవన్ చేసిన పౌరసన్మానానికి జవాబిస్తూ అన్నారు (ఈ సందర్భంలో ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగాన్ని వేరొకచోట ఇస్తున్నాము—సం)

ఆసియాలోని రెండు గొప్ప దేశాలకు భారతదేశం పుట్టినిల్లు, అంతే కాకుండా చరిత్ర పుట్టిన దగ్గరనుండి, ఈ ప్రాంతపు ప్రజలను ఉత్తేజపరుస్తూ, వారి భావాలను, సంస్కృతిని, జీవితాన్ని తీర్చిదిద్దుతూ వచ్చిన దేశమనీ, ఆమె తన ప్రసంగంలో అన్నారు. భారతదేశం పెద్దదేశం కావడం వల్లనూ, చాల ప్రాధాన్యత గల దేశం కావడం వలనూ, ఇక్కడ ఏమార్పులు జరిగినా ఆసియా అంతటా దాని ప్రభావం ఉంటుందన్నారు. అందువల్ల భారత-చైనా తగాదాను పరిష్కరించ దానికి ఎదో కొంతకృషి చేయాలని, ఈ రంగంలోని చిన్న దేశాలు అనుకున్నాయన్నారు. కొలంబో సమావేశం జరిపిన ఆరుదేశాలకు ఈ కృషిలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికా దేశాలన్నిటితోడ్పాటు ఉన్నదన్నారు.

ఐక్యఆరబ్ రిపబ్లిక్ ప్రధాని ఆలీసాబ్రీ ప్రసంగిస్తూ, అంతర్జాతీయ వ్యవహారాల్లో తటస్థ దేశాలు నిర్వహిస్తున్న పాత్రను వివరించారు. ఆ దేశాల ప్రయత్నాలు ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా వుంటూ, ప్రపంచ మనుష్యుల విషయంలో పర్యవసానాలను గోచరిస్తున్నవన్నారు

ప్రధాని నెహ్రూను గురించి మాట్లాడుతూ, "అయన శాంతికి చిహ్నమనీ అయన చరిత్రకు నిర్మాంచారనీ, మన కాలం లోని సృజనాత్మక మేధావి అనీ అన్నారు

భారతదేశం, తన మనోబలం, తన నైతిక విశ్వాసాలతో సరిసమానమైనదనీ, తనసిద్ధాంతాలను సాక్షాత్కరం చేసుకోగలదనీ, నిజం చేసుకున్నదన్నారు

ఘనా న్యాయశాఖ మంత్రి ఒఫోరి అట్టా ప్రసంగిస్తూ, శాంతికై కృషిచేసే ముఖ్య దేశాలలో ఒకటిగా భారతదేశం పరిగణనపొందడంతప్పకుండా పోత్సాహకరమన్నారు. విదేశ వాణిజ్యపరమైన వ్యతిరేకంగా భారతదేశం సాగించిన పోరాటం ఆఫ్రికా ప్రజలను మొదటినుండీ ఉత్తేజపరుస్తూ వచ్చిందన్నారు తటస్థ విధానాన్ని రూపొందించిన దేశాలలో ఒకటిగా భారతదేశం ప్రపంచ మన్ననలను పొందిందన్నారు.

ఫ్రెంచి మేయరు సూయిస్ అల్బాట్ ఈ సమావేశ ప్రముఖులకు స్వాగతం చెప్పి సన్మానపత్రాలను సమర్పించారు.

ఇటీవలి చైనా దురాక్రమణ రద్దుకావాలన్న సూత్రానికి సమ్మతి :

కొలంబో సూచనలపై భారత ప్రతినిధి వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 18

భారత ప్రభుత్వానికి సంబంధించిన సంతకరకు చైనావారు ఇటీవల జరిపిన దురాక్రమణ రద్దుకావాలన్న సూత్రాన్ని కొలంబో ప్రతిపాదనలూ, వాటిపై వివరణలూ పేర్కొనడం సమ్మతిస్తున్నాయని భారత విదేశాంగశాఖ ప్రతినిధి ఈరోజు రాత్రి పత్రికలవారికి తెలియజేశారు.

కొలంబో సమావేశం ప్రతినిధులతో, ప్రధాని నెహ్రూతో జరిగిన చర్చలు ముగిసిన తరువాత, పత్రికా విలేకరులతో ఈ అధికారి మాట్లాడారు

"ఇటీవలి దురాక్రమణ అంటే, 1962 సెప్టెంబరు ఎరియదల తేదీనీ, ఆతరువాత చైనావారు జరిపిన దురాక్రమణ అని అర్థమని ఆ అధికారి విలేకరులు అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ తెలిపారు

నెహ్రూ జువార్డ్‌లో విద్యుత్ కేంద్రం

50 వేల కిలోవాట్లు ఉత్పత్తి చేయగలదట

కోహిమా, జనవరి 12

నాగ భూమిలో నెహ్రూజువార్డ్‌లో విద్యుత్ కేంద్రం నుండి 50 వేల కిలోవాట్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని కేంద్ర జల, విద్యుత్ కమీషన్‌కు చెందిన నిపుణులు ఎంపీ అంచనా వేసింది.

ఇది నాగ భూమి కేంద్ర, తూర్పు అస్సాంలో కొన్ని ప్రాంతాలకు కూడా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయగలదని ఈ కమిటీ అభిప్రాయం కలిగివుంది.

నైరోబీ విద్యుత్ కేంద్రాల స్థాపనకు స్థలపరిశీలనకూడా జరుగుతున్నదనీ కనీసం నలుగురు సభ్యులతో అలాంటి కేంద్రం ఒకటి నిర్వహించబడుతుందని తెలుస్తోంది ఒక్క కోహిమాజిల్లాలోనే అలాంటివి మూడు లేక నాలుగుకేంద్రాలు ఏర్పాటుచేయడానికి అవకాశం వున్నదనీ, ఒక్కొక్క కేంద్రం మూడువేలనుండి 5 వేల లోపు కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయగలుగుతుందనికూడా తెలుస్తోంది.

బాలసాహిత్యం

పోటీ వివరాలపై కేంద్ర విద్యాశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 18

భారతీయభాషలలో బాల సాహిత్యం మీద 9వ బహుమతిపోటీ వివరాలను కేంద్ర విద్యామంత్రిత్వశాఖ విడుదల చేసింది

యోగ్యతగల పుస్తకాలుగా ఎన్నుకోబడినవాటియొక్క గ్రంథకర్తలకుఒక్కొక్క బహుమతి వెయ్యి రూపాయల చొప్పున 15 బహుమతులు యివ్వబడును వీటిలో రెండు బహుమతులు హిందీ పుస్తకాలకు ప్రత్యేకంబడినవి హిందీ, ఉర్దూ, అస్సామీస్, బెంగాలీ, గుజరాతీ, కాశ్మీర్, మరాఠీ మలయాళం, ఒరియా, పంజాబీ, తమిళం తెలుగు భాషలలో ఒక్కొక్క బహుమతి ఇవ్వబడును

చేరవలసిన తేదీ మే 1

కాలినడకన ఇద్దరు భారతీయ యువకులు మాస్కో పయనం

మాస్కో, జనవరి 12

ఇద్దరు భారతీయ యువకులు ఢిల్లీ నుండి బయలుదేరి కాలినడకన 2,700 మైళ్ళ పయనించి 7 మాసాల తర్వాత నేడు రష్యా చేరుకొన్నారు వారు మాస్కో చేరిన తర్వాత అణ్వాయుధ పరీక్షలు జరుపబడ్డని రష్యా ప్రభుత్వాన్ని కోరుతారు

వారు వెళుతున్న ప్రతిదేశానికి వారి విజ్ఞప్తి చేస్తున్నారు ఇదివరకూ వారు అమెరికా శాంతి కమిటీ సభ్యులను కలుసుకొన్నారు

దర్భాంగనరాజ్ ప్రెజరీనుండి 11 మళ్ళ బంగారాన్ని ఇచ్చి, బంగారు బాండ్లను తీసుకొన్నారు. ఈ బంగారాన్ని కేంద్రమంత్రి శ్రీ మొరార్జీ లక్ష్మీకాంత్ ఝా అందజేశారు.

సింహళ ప్రధాని సిరిమావో భారత ప్రధాని నెహ్రూ

చర్చలుజయప్రదం కాగల సూచన

గట్టిగా ఉన్నదని ఆలీసాబ్రీ

(విశాలాంధ్ర విలేకరి)

న్యూఢిల్లీ, జనవరి 18

కొలంబో ప్రతిపాదనలమీద ఢిల్లీలో సాగుతున్న సంభాషణలు స్పష్టంగా ఫలప్రదమయ్యే మాచనలు ఉన్నాయని ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని ఆలీసాబ్రీ నేడు పత్రికా గోష్ఠిలో చెప్పిన దానినిబట్టి తెలుస్తుంది

కొలంబో ప్రతిపాదనలను భారత - చైనాలుఅంగీకరించే అవకాశాలు స్పష్టంగా వున్నాయని ఆలీసాబ్రీ అన్నారు భారత చైనా వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడమే కొలంబో దేశాల సమావేశ ప్రతినిధిత్వం యొక్క ఉద్దేశమని ఆలీసాబ్రీ పత్రికాగోష్ఠిలో చెప్పారు కొలంబో దేశాల సమావేశ ఉద్దేశం కాదు అనవసరం అయితే భారత చైనాలు సమావేశ పరుచుటకు కొలంబో సమావేశ దేశాలు ఢిల్లీ సంభాషణలు జరిగిన తరువాత కూడ తోడ్పడతాయని ఆలీసాబ్రీ అన్నారు

భారత - చైనా వివాదం సరిహద్దుకు సంబంధించినది సంభాషణలు జరిగితే ఆ వివాదం పరిష్కారమవ్వాలి అభివృద్ధి చెందే దేశాలకు, స్వాతంత్ర్యం పొందాలనే దేశాలకు తటస్థవిధానం సరియైనది ప్రపంచ శాంతిని, దేశాల యొక్క స్వాతంత్ర్యాన్ని తటస్థవిధానం బలపరిచేదేనని తటస్థవిధానం శాంతియుత సంభాషణలు ఎక్కడగా అవసరమన్న విధానంకాదు అభివృద్ధి చెందే దేశాల ప్రయోజనాలను తటస్థవిధానం రక్షిస్తుంది

ఏ టి బి విలేఖరి ఈ విధంగా తెలుపుతున్నారు

భారత - చైనాలు, తమ సరిహద్దు వివాదాన్ని గూర్చి కలిసి చర్చించేందుకు జరిగిన ప్రయత్నాలలో కొలంబో సమావేశ దేశాలు "పెద్ద విషయాన్ని సాధించినట్టు ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని ఆలీసాబ్రీ నేడిక్కడ చెప్పారు.

"సమావేశ ప్రయత్నాలయొక్క అంతిమ ఫలితాలు త్వరలోనే వస్తాయని మేము ఆశిస్తున్నాం." అని ఆలీసాబ్రీ పత్రికా గోష్ఠిలో అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పారు.

19 2 చెప్పారు కొలంబో సమావేశ ప్రతిపాదనల ఉద్దేశాలకు ఆమోదయోగ్యం అవుతాయి భారత, చైనా ప్రజల మధ్య శాంతిని, సహకారాన్ని కొలంబో ప్రతిపాదనలు సాధించుతాయి

భారతదేశ ప్రతిపాదన ప్రకారం స్థానాలకు చెరియుం ఉపసంహరణ జరగాలి అనే సూచనను, చైనా ప్రతిపాదనలు గమనించిన తరువాత కొలంబో సమావేశ దేశాలు తమ ప్రతిపాదనలను పెట్టివని ఆలీసాబ్రీ అన్నారు ఉభయ దేశాలకు తమ ప్రతిపాదనలు న్యాయంగా లేనిచో వేగాఉన్నట్లు కొలంబో సమావేశ దేశాలు అభిప్రాయపడినవి భారత-చైనా దేశాలు కలసి సంభాషణలు తిరిగి ప్రారంభించేందుకు తమ ప్రస్తుత ప్రయత్నాలు ప్రధానంగా ఉద్దేశించబడినవని ఆలీసాబ్రీ అన్నారు

కొలంబో ప్రతిపాదనల యెడల చైనా అభిప్రాయం మేమిటి అన్న ప్రశ్నకు ఆలీసాబ్రీ బదులుగా చెప్పుతూ వారి అభిప్రాయం 'సానుకూలంగా' ఉన్నట్టు చెప్పారు.

1956 లో బ్రిటన్, ఫ్రాన్సులు ఈజిప్టుమీద జరిపిన దురాక్రమణకు, భారతదేశంమీద చైనా జరిపిన దురాక్రమణకు భేదం ఏమిటి అన్న ప్రశ్నకు ఆలీసాబ్రీ యీవిధంగా సమాధానం చెప్పారు

"ఈజిప్టును తిరిగి కలసే విధానం కింద కుదుర్చుకోవాలని బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్ ప్రయత్నించినవి భారత దేశ విషయంలో, రెండు దేశాలుమధ్య అది ఒక సరిహద్దు వివాదం సంబంధించిన తరువాత కొలంబో సమావేశ దేశాలు తమ ప్రతిపాదనలు పెట్టినవని ఆలీసాబ్రీ అన్నారు ఉభయ దేశాలకు తమ ప్రతిపాదనలు న్యాయంగా లేనిచో వేగాఉన్నట్లు కొలంబో సమావేశ దేశాలు అభిప్రాయపడినవి భారత-చైనా దేశాలు కలసి సంభాషణలు తిరిగి ప్రారంభించేందుకు తమ ప్రస్తుత ప్రయత్నాలు ప్రధానంగా ఉద్దేశించబడినవని ఆలీసాబ్రీ అన్నారు

కొలంబో ప్రతిపాదనల యెడల చైనా అభిప్రాయం మేమిటి అన్న ప్రశ్నకు ఆలీసాబ్రీ బదులుగా

రేడియో

గురువారం జనవరి 17
శ 1884, పుష్య 27

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం 6-35 ప్రసార తరంగిణి 6-45 భక్తి రంజని తాళ్ళపాక చిన్నయ్య - రంగరాజు ప్రబోధం 7 0 కి వా 7-15 పోటీ విశేషం 7 30 సంగీత శిక్షణ 7 30 బి బి కనకదుర్గ 8 0 ఆం వా 8-15 హిం వా 8-30 కి కిణన్ వేణువు 9 0 వార్తా సమీక్ష, 9-5 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12 30 హై కి 1-0 వేణువు 1-30 మణిమాల: విభిన్న ప్రాంతముల సంగీతం 1 50 కి వా 2-0 జాతావరణ సూచన, సమాప్తి

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6 5 ప్రాం వా 6 20 గ్రామస్థులకు 7 0 కి వా 7 15 గ్రామస్థులకు 7-30 హై కి 7 45 రాగం, తానం, లయ (మ కి) 8 30 రేడియో న్యూస్ రీల్ (ఢి కి) 8 40 స్వామి వివేకానంద - ప్రసంగం (ఢి కి) 8 55 సుతాంశము 9-0 ఆం వా 9 15 ఢిల్లీ నుండి కి 9 30 స్వామి వివేకానంద ప్రసంగం (ఢి కి) 10 15 దేశభక్తి పాటలు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

89 42 మీ (8355 కిలోసై)

ఉదయం 6-30 హై ఎ కి 7 45 ప్రసార సమాప్తి

49 03 మీ (6120 కిలోసై)

8-0 హై ఎ కి 9 5 సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం 12 30 హై ఎ కి 1 0 వేణువు 1-30 మణిమాల: విభిన్న ప్రాంతముల సంగీతం 1 50 కి వా 2-0 జాతావరణ సూచన, సమాప్తి

సాయంత్రం: 6-0 హై ఎ కి 6-20 గ్రామస్థులకు, 7-0 కి వా 7-15 గ్రామస్థులకు 7 30 వివేకానందుని అర్థ భావ దేశము - ప్రసంగము 7 45 హై ఎ కి 10 35 జాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

ఉదయం 6-45 మంగళ హారతి; 7-0 కి వా; 7-15 సంగీత మంజరి 7 30 వివేకానందునిపై పాటలు 8 0 ఆం వా 8 15 ప్రసార సమాప్తి

49 30 మీ (6085 కిలోసై)

మధ్యాహ్నం 12 00 కార్మికులకు 12-30 మాధుర్యపు పాతకాలపు పాటలు 1 0 కదంబం 1 30 ఆం వా, 1-40 గీత మంజరి 1 50 కి వా 2 0 మధుర కవితం 2 10 ఉన్నత పాఠశాలలకు 2 40 ప్రసార సమాప్తి

60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం 6-0 ఆం వా 6-05 ప్రాంతీయ కొయిదిగీత 6 20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాతావరణ వివరణ (ఆంగ్లం), 6-30 కార్మికుల వివరణ [తమిళం], 6 35 చిదంబరం ఎస్ రాజారత్నమ్ 7 0 కి వా 7 15 వీణా యుగళం నిలువు విద్వాంసులు 7-45 తిచ్చి కి 8 30 కోతలు కోరిన పాటలు, 8-55 ప్రసుతాంశము 9 0 ఆం వా; 9 15 మాధుర్యం-ఆంగ్లం 9 30 స్వామి వివేకానంద (ఢిల్లీ కి) 10 35 ప్రసార సమాప్తి

గ్రామీణ ప్రాంతాలలో 20,000 రక్షణ కార్మిక కాంకులు నెలకొల్పుతున్నట్లు మధ్యప్రదేశ్ డిప్యూటీ కమిషనర్ శ్రీ యమ్ రాంశే తెలిపినట్లు తెలిసింది.

* * *

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి బి సి సేన్ శనివారం 18, 81 రూపాయలు, 1 409 గ్రామముల బంగారాన్ని రక్షణ నిధికి విరాళాలు చేశారు

యస్ సి సి విద్యార్థులకు అదనంగా మార్కులు

ఇచ్చే ఆలోచన వున్నట్లు డైరక్టర్ జనరల్ ప్రకటన

హైదరాబాద్ జనవరి 14

శారీరక ధారుఢ్యం ఉన్న విద్యార్థులందరికి నిర్బంధ సైనిక శిక్షణ యిచ్చేటందుకు, ఆ విధానం కలకు ప్రత్యేకంగా మార్కులు కలపాలని ఆలోచన కొన్ని యూనివర్శిటీలలో సాగుతున్నట్లు యిన్ సి సి డైరక్టర్ జనరల్ మేజర్-జనరల్ కేంద్ర సింగ్ నేడిక్కడ స్థానిక పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు మార్కులు కలపాలా, అక్కరేదా అనే ప్రసారన పూర్తిగా విశ్వవిద్యాలయాలకే వదలివేయబడిందని ఆయన స్పష్టం చేశారు ప్రతిసంవత్సరము ఈ శిక్షణ కలం సాంవత్సరిక పరీక్షలకు ముందు ఒక నెల గడువుండేసగా పూర్తవుతుంది దానివల విద్యార్థులు తమ కాలాన్ని పూర్తిగా చదువుకే వినియోగించగల్గుతారు

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జనవరి 15

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ నేడు అందజేసిన ఉత్తరదారుల నుండి కొనుగోలుచేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, శే 220½ పౌనులు

ధాన్యం

నంబర్లు విజయవాడ	రు. 44-00	83 00
,, కాకినాడ	42 10	82 89
అక్కర్లు విజయవాడ	86-50	82-00
,, తాడేపల్లిగూడెం	84 87	80-32
,, కాకినాడ	87-66	82-66
,, అమలాపురం	కొలవ	80-88

సన్నకారు పాటుకలు:

తాడేపల్లిగూడెం	86 94	82 24
నర్సాపురం అమలాపురం		81 66
మెలుకొలుకులు: నెల్లూరు		44-12

మిలు బియ్యం

నంబర్లు విజయవాడ	రు	74-00
,, అమలాపురం		62 27
అక్కర్లు: విజయవాడ పాకరి		59-50
,, కొలవ		46-75
,, తాడేపల్లిగూడెం	58 76	1-85
,, కాకినాడ	56-98	48 28
,, అమలాపురం		50 00

సన్నకారు పాటుకలు:

,, తాడేపల్లిగూడెం	62-16	54 05
నంబర్లు కాకినాడ	68 82	54 98
,, చిత్తూరు		77 78
మెలుకొలుకులు నెల్లూరు		70 00

వేరుశనగ

కాయలు	విజయవాడ	రు 62-50
,,	నంద్యాల	57-50
,,	ఆదోని	57-32
,,	విజయనగరం	53 32
పప్పు	విజయవాడ	80-00
,,	నంద్యాల	77-50
,,	ఆదోని	78 00
,,	విజయనగరం	76 67
కూలి	విజయవాడ	166 00
,,	నంద్యాల	158 00
,,	ఆదోని	1 8 70
,,	విజయనగరం	1 17-78

అపరాలు

పెసలు	విజయవాడ	రు. 40-00
,,	గుంటూరు	42 00
,,	అమలాపురం	48 88
మినుములు:	విజయవాడ	72-00
,,	గుంటూరు	69 00
,,	అమలాపురం	58 10
పెసలు	విజయవాడ	46 00
,,	గుంటూరు ఎర్రని	45-00
,,	అమలాపురం	50 00
శనగలు	విజయవాడ	0-00

కొన్నలు

నంద్యాల		40 00

నలం

మొదటిరకం, అనకాపల్లి	రు.	50-60
రూడదరకం అనకాపల్లి		44 50
మొదటిరకం, చీరాల		66 66
రూడదరకం ,,		58-82

జీడిపప్పు

పేటపాలెంలో

అమెరికారకం	రు.	477 27
,, దేశవాళి		422 73
,, బస్తాలు		88 -86
,, యూనిట్		29 -4

మిర్చి

జి 2 రకం గుంటూరులో	రు.	870-00
జి రెండవ రకం గుంటూరు		8 0-00

వెల్లుల్లి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	490-00	500 00

కొబ్బరి కాయలు

కొయ్యింటికి ధరలు

	గుత్తకు	పాకకు
విజయవాడ:	రు 185-00	212-00
పొలకొల్లు	160 00	210 00
రాజమండ్రి:	180-00	200 00

పసుపు

దుగ్గిరాలలో	కొమ్ములు	రు 144 45
	కొమ్ము	118 87
కడపలో	కొమ్ములు	150 00
	బెంపలు	117 00

జనపవార

విజయనగరం	మొదటిరకం	58-95
	రెండవరకం	52 27
	మూడవరకం	46 92
అమలాపురం	మొదటిరకం	58 00
	రెండవరకం	50 66
	మూడవరకం	44-00

గాంధీజీ సమాధిపై శ్రీమతి సిరిమావో పుష్పాంజలి

'బహామాస్ ఒప్పందంతో ఫ్రాన్సు ఏకీభవించదు'

ఫ్రాన్స్‌కు సొంత అణ్వాయుధబలం అవసరమని డిగోల్ ప్రకటన

పారిస్, జనవరి 14

బహామాస్ ఒప్పందంతో ఫ్రాన్సు ఏకీభవించదని ఏకుక్కరూ అరుకోరని తాను భావిస్తున్నట్టు జనరల్ డీగాల్ నేడు పత్రికా గోష్ఠిలో చెప్పారు (ఆ ఒప్పందంలో పోలారిస్ అణు మిసైలిను ఫ్రాన్సుకు ఇస్తామని కెన్నెడీ ప్రతిపాదించాడు)

ఉమ్మడి అణ్వాయుధాల బాటో బలాన్ని ఏర్పాటుచేసేటందుకు నస్సౌలో అమెరికా బిటనులకు కదిలిన ఒప్పందంపై వ్యాఖ్యానిస్తూ, డీగాల్ యిలా అన్నారు "ఫ్రాన్సు తన స్వంత జాతీయ రక్షణను కల్గివుండాలని భావించింది పునర్ధృవీకరిస్తున్నాను"

మిత్రులను కలిగివుండడం ఫ్రాన్సుకు తప్పనిసరే అయినా, తన స్వంత రక్షణను ఏర్పాటు చేసుకునే హక్కును వదలుకోవలసి వదలుకోలేనని అంటూ ఆయన యిలా యిలా అన్నారు

అమెరికకు అణ్వస్త్రాలలో ఆశ్చర్యకరంగా కొంతకాలం వుంది కాని, నేడు సోవియట్ యూనియన్‌కు అణ్వాయుధాలున్నాయి

"అమెరికా మనుగడకే సవాలువేసే చాలినన్ని క్షిపణులు అణ్వాయుధాలు సోవియట్ యూనియన్‌కు వున్నాయి అది మారిన్నప్పుడు, బ్రహ్మాండమగు వాతావరణం"

ఇప్పుడు సోవియట్ యూనియన్‌కు అణ్వాయుధాలున్నాయి అణ్వాయుధ రంగంలో యూరపు రక్షణ పరిస్థితి అమెరికాకు అంత ప్రాధాన్యమైనది కాదని డీగోల్ అన్నారు

ఆయన ఇంకా ఇలా అన్నారు

"ప్రస్తుత పరిస్థితులో, ఒక వేళ పూర్ణ ఏర్పడితే యూరప్ రక్షణకై ఎక్కడ ఎప్పుడు ఏవిధంగా అమెరికా అణ్వాయుధాలు వినియోగించబడుతవో ఎవరూ చెప్పలేరు అయినప్పటికీ, అది కాంతికి అమెరికా అణ్వాయుధ శక్తి ఎప్పటికైనా హామీ

"ఇది కొంతమందికి సమ్మతమగు విధానం కాకపోవచ్చు కాని యూరప్‌లో ఫ్రాన్సు నిర్వహించవలసిన పాత్ర అదే"

ఇంగ్లాండు భవిష్యత్తు గురించి మరియు ఐరోపా సమైక్యత గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఇంగ్లాండుకు ఆ కోరిక తలెత్తినట్లయితే ఈ యూరప్ సమైక్యతలో బ్రిటను పిల్లంగా ఉన్నట్లయితే బ్రిటను ఏమి చేసినా సాధ్యమే బ్రిటన సంబంధాలు మారవు ఇంగ్లండు ప్రజలను కలుపుకొని ప్రథమ, గ్రీకు సంగ్రామాల్లో బ్రిటను చేసిన సేవను డీగోల్ ఉద్ఘాటించారు. ఆ మనిషి యిలా అన్నారు:

"ప్రస్తుతం బ్రిటన్ సంప్రతింపులను పూర్తిచేయలేక పోయినా, వ్యాపార సంరక్షణకు కామన్‌మార్కెట్టుకూ, ఇంగ్లాండుకూ సహనాధిత్య ఆర్థిక ఒడంబడిక జరుగడానికి అడ్డేక్కేలేదు అదే విధంగా అన్నిరంగాల్లో ఉభయదేశాలకూ పరస్పర సంబంధాలుండడానికి ఏవిఅడ్డులేదు

కామన్ మార్కెట్టు సమస్య

కామన్ మార్కెట్టులో చేరేదీ లేనిదీ చెప్పవలసింది బ్రిటనేనని డీగోల్ అన్నారు

ఉమ్మడి యూరపు సంకాల విధానాన్ని ఆమోదించడానికి సిద్ధపడాలా వద్దా, కామన్ స్వేల్తి పరుకోలేకున్నా విడిచిపెట్టాలా, లేదా, తన రైతులకు ప్రత్యేకసదుపాయాలకోరడం మానివేయాలా, లేదా అనేది బ్రిటన్ తేల్చుకోవాలి వారికి క్షేత్ర వైద్యం చేసేటందుకు రేపు అవకాశమున్నది అంతా ఇలా అన్నారు

"ప్రస్తుత పరిస్థితులో, ఒక వేళ పూర్ణ ఏర్పడితే యూ ప్ర